క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

రామన్నపేట : మదర్‌థెరిసా హైస్కూల్ ఆవరణలో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రోహిత్ ఆస్పత్రి సీనియర్ వైద్యుడు డాక్టర్ ఇమ్మానుయేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కంటి, వినికిడి, ఎండోస్కోపి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. పరిసర ప్రాంత ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రోడ్డుపై నిలిచిన వర్షపునీటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ లాల్‌బహదూర్

రామన్నపేట : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ లాల్‌బహదూర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. చిట్యాల–భువనగిరిరోడ్డుపై కెనరాబ్యాంకు సమీపంలో నిలిచిన నీటిని, రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతను పరిశీలించారు. పిల్లలను విద్యుత్ స్తంభాలు, కూలడానికి సిద్ధంగా ఉన్న పాతగోడల వద్దకు వెళ్లనీయ కూడదని సూచించారు.

కరపత్రం ఆవిష్కరణ

రామన్నపేట : ఈ నెల 30వ తేదీన రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డీ)జిల్లా మహాసభల కరపత్రాన్ని శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సర్పంగి ప్రకాష్, వనం ఉపేందర్, మాజీసర్పంచ్ పూస బాలనర్సింహ, బల్గూరి అంజయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

చౌటుప్పల్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న ఎస్ఎఫ్ఐ నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్‌కు సంబంధించిన కరపత్రాలను శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లవుడియా రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తీగుల్ల శ్రీనివాస్, నాయకులు అరుణ్, వంశీ, ప్రణయ్, మమత, అనూష, కీర్తన, శిరీష, సౌమ్య, అంబిక పాల్గొన్నారు.

మెట్టు సాయికుమార్‌కు సన్మానం

చౌటుప్పల్ : తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సమాఖ్య సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను శనివారం యాదాద్రి జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్‌బాబు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బోయిని ఝాన్సీ, రమేష్, రాచకొండ అనిల్, ఎలమోని శ్రీకాంత్, గురాల నిర్మల, తులసి పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు..

రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్‌ఉల్లా హుస్సేన్‌ను శనివారం టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా అజ్మతుల్లా హుస్సేన్ నాయకత్వంలో పృథ్వీరాజ్ రాష్ట్రకమిటీలో పనిచేశారు. ఆయనవెంట సాల్వేరు లింగం తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : మత్స్యకార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ హనుమంతు కే. జెండగేకు వినతి పత్రం అందజేశారు. కార్మికులకు చేతి వలలు ఉచితంగా ఇవ్వాలని, వాహనాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సంఘ సభ్యుడు చనిపోతే రూ.20 లక్షల బదీమా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య జిల్లా అధ్యక్షుడు ఈగల లింగం సింగర్తి శంకర్ పుల్లూరి పద్మ తుమ్మల జ్యోతి సోమేశ్వరి అంజయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సంబరాలు

చౌటుప్పల్ : లక్ష రూపాయల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జాల మల్లేష్‌యాదవ్, కొంతం వెంకట్‌రెడ్డి, శివాజీరెడ్డి, శ్రీకాంత్, ముత్తిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాములు, వెంకట్‌రెడ్డి, లింగయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: లక్షలోపు పంట రుణాలు మాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల చి త్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ఆలేరురూరల్ : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ ఎం.ఎక్రిష్టన్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్, ఎంబీ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం పటేల్‌గుడెం గ్రామంలో నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ సలీం, రామచంద్రయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం లేదు

- ఓపెన్ ప్లాట్లలో చెత్త పడేస్తున్నారు
- దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి
- 'సాక్షి' ఫోన్ ఇన్ ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు ప్రజల వినతి



ఫోన్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా పారిశుద్ధ్య చర్యలు సరిగా చేపట్టడం లేదు.. ఓపెన్ ప్లాట్లలో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి ఇళ్లలోకి పాములు వస్తున్నాయి. పందులను దూరప్రాంతాలకు తరలించాలి. కోతులు, కుక్కలతో వేగలేకపోతున్నాం. శివారు కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైయినేజీలు నిర్మించాలని శనివారం 'సాక్షి' నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డికి ప్రజలు మొర పెట్టుకున్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

ప్రశ్న : 7వ వార్డులోని సిల్క్‌సిటీలో డ్రైనేజీ బ్లాక్ అయి ఇబ్బంది పడుతున్నాం. వీధిలైట్లు వెలగడం లేదు. – **చింతకుంట్ల జంగారెడ్డి, జయశ్రీ, రాణి**

కమిషనర్ : సిబ్బందిని పంపించి బ్లాక్ అయిన డ్రైనేజీలను వెంటనే శుభ్రం చేయిస్తాం. వారం రోజుల్లో వీధిలైట్లను ఏర్పాటు చేయిస్తాం.

ప్రశ్న : సాయినగర్, భద్రావతి కాలనీ, ప్రకాశ్‌నగర్, రాంనగర్ కాలనీల్లో కుక్కలు బెడద ఎక్కువైంది. పిల్లలపై దాడి చేస్తున్నాయి. అలాగే పందుల నివారణకు చర్యలు తీసుకోవాలి. – **వెంకటేశ్వర్లు, జోగు శ్రీనివాస్, మహేందర్, ఏలే శ్రీను**

కమిషనర్ : కుక్కల బెడద నుంచి శాశ్వత పరిష్కారం కొరకు కౌన్సిల్ మీటింగ్‌లో చర్చించి తగుచర్యలు తీసుకుంటాం. పందుల పెంపకందారులకు నోటీసులు ఇస్తాం.

ప్రశ్న : మార్కండేయనగర్, మాధవరెడ్డి చౌరస్తాలో ఇళ్ల మధ్య ఓపెన్ ప్లాటులో కంపచెట్లు పెరిగి ఇళ్లలోకి పాములు వస్తున్నాయి. దోమలు కూడ ఎక్కువయ్యాయి. – **బాలనర్సింహ, భోగ మార్కండేయ, పెండెం పాండు**

కమిషనర్ : ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇస్తాం. స్పందించని పక్షంలో తక్షణమే పారిశుద్ధ్యసిబ్బందిని పంపించి కంప చెట్లను తొలగిస్తాం.

ప్రశ్న : పదో వార్డు, రేవనపల్లి, ముక్తాపూర్‌కు చెత్త ఆటోలు వస్తలేవు. ముక్తాపూర్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు గుంతలను పూడ్చాలి. – **కట్కూరి లింగస్వామి, ఒంటెద్దు సత్యం, మహేందర్**

కమిషనర్ : చెత్త ఆటోల రిపేర్‌వల్ల ఇబ్బంది జరిగింది. ఇకపై రోజు విడిచి రోజు చెత్త ఆటోలు నడుపుతాం. దోమల నివారణకు ఫాగింగ్, మలాథిన్ స్ప్రే, ఆయిల్‌బాల్‌ను పిచికారీ చేయిస్తాం.

ప్రశ్న : గాంధీనగర్‌లోని అంకం మురళీ ఇంటి నుంచి అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ వేశారు. కానీ, సీసీ వేయలేదు. ఇక్కడ ఔట్‌లెట్ లే నికారణంగా వర్షాలకు మ్యాన్‌హోల్ నిండి మురుగునీరు ఇంటిముందు పారుతుంది. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదు. –**షేక్ పర్వీన్, కుక్క కుమార్**

కమిషనర్ : మున్సిపల్‌సిబ్బందిని పంపించి సమస్యను గుర్తిస్తాం. అలాగే జామ్ అయిన డ్రైనేజీలను వెంటనే శుభ్రం చేయిస్తాం.

ప్రశ్న : కొండా లక్ష్మణ్‌బాపూజీ కాంప్లెక్స్ వద్ద మెయిన్‌రోడ్డుపై డ్రైయినేజీ పైప్‌పగిలి మురుగు బయటికి వస్తుంది. ఆదర్శనగర్‌లోతాగునీరు సక్రమంగా వస్తలేదు. డ్రైయినేజీలు, సీసీ రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నాం. – **కొంక లక్ష్మీనారాయణ**

కమిషనర్ : మెయిన్‌రోడ్డు పక్కన ఇసుక విక్రయించే లారీల వల్ల డ్రైయినేజీ ధ్వంసమైనట్లు తెలిసింది. వెంటనే మరమ్మతులు చేయిస్తాం.తాగునీటి సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దృష్టికి తీసుకెళ్తాం.

ప్రశ్న : మోడల్‌స్కూల్ వెనక చెత్త డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడంతో దుర్వాసనతో విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. – **రాఘవేంద్ర, నారి మహేశ్**

కమిషనర్ : రెవెన్యూ అధికారులకు లెటర్ రాస్తాం. అందుబాటులో ప్రభుత్వ స్థలం దొరికితే తప్పకుండా డంపింగ్ యార్డును మరోచోటికి తరలిస్తాం.

ప్రశ్న : మాధవరెడ్డిచౌరస్తాలో గతంలో ఉన్న హైమాస్ట్‌లైట్లు తొలగించారు. హనుమాన్‌వాడలో వీధిలైట్లు వెలగడంలేదు. హనుమాన్ గుడి వద్ద వర్షపునీరు రోడ్డుపై నిలుస్తుంది. – **వనం అరవింద్**

కమిషనర్ : శిథిలావస్థకు చేరడంతో హైమాస్ట్‌లైట్లను తొలగించాం. కొత్తవి అమర్చుతాం. గుడి వద్ద వర్షపునీరు నిల్వకుండా ఇటీవల మరమ్మతులు చేయించాం. సమస్య అలాగే ఉంటే పరిష్కరిస్తాం.

ప్రశ్న : 10వ వార్డులో చెరువు సమీపంలోని పాతవాడలో విపరీతంగా కంపచెట్లు పెరిగాయి. పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. దోమలు బెడద పెరిగింది. – **చేరాల మహేశ్**

కమిషనర్ : పారిశుద్ధ్య కార్మికులను పంపించి కంపచెట్లను తొలగిస్తాం. దోమల నివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. శుక్రవారం డ్రైడే నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ శివారులోని ఆంథోల్‌మైసమ్మ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన, గణపతిపూజ, పుణ్యావచనం, సప్తశతి హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎస్.మహేంద్రకుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.మోహన్‌బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి, బుర్ర స్వామి, ముదిగొండ రమేష్, గుండు శ్రీహరి, చిట్టంపల్లి జంగయ్య, విజయ్, గంగాదర గణేష్, అత్తాపురం అంజిరెడ్డి, ఎలువర్తి రవీందర్, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, బాలగోని శ్రీకాంత్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోజంతా వీడని ముసురు



యాదగిరిగుట్ట : యాదాద్రి కొండపై గొడుగులు పెట్టుకుని దర్శనానికి వెళ్తున్న భక్తులు

భువనగిరి : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా శనివారం వర్షం కురిసింది. రోజంతా విరామం లేకుండా కురిసిన ముసురుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీల్లో నీరు నిలిచి ప్రజలు అవస్థలు పడ్డారు. ప్రజలు నానా గ్రామాల్లోని మట్టి రోడ్లు చిత్తడిగా మారాయి. జిల్లాలో అత్యధికంగా ఆత్మకూర్ మండలంలో 15 మీల్లిమీటర్ల వర్ష పాతం నమోదు కాగా వలిగొండ, పోచంపల్లి,మోత్కూర్ మండలంలో 10 మీల్లిమీటర్ల చొ ప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట: మండలవ్యాప్తంగా శనివారం వేకువజాము నుంచి ఎడతెరపి లేకుండా ముసురుతో కూడిన వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని కాలనీల్లోని రోడ్లన్నీ చిత్తడిగా మారా యి. యాదాద్రి ఆలయానికి భక్తుల రద్దీ సైతం తగ్గింది. వర్షం కారణంగా ఆలయ మాఢ వీధుల్లో భక్తులు అంతంత మాత్రంగానే కనిపించారు. గొడుగులు పెట్టుకుని భక్తులు స్వామి వారికి దర్శనం చేసుకున్నారు. రోజంతా ముసురు పడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

మున్సిపాలిటీలో కంట్రోల్ రూం ఏర్పాటు

భువనగిరిటౌన్ : ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో మున్సిపాలిటీలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీల్లో నీరు నిలిచిన, విద్యుత్ స్తంభాలు విరిగి పడిన , డ్రెయినేజీ సమస్యలు ఉన్న వెంటనే 9849907769, 9951365746 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన పల్లా లక్ష్మీకి మంజూరైన ఎల్‌ఓసీని శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, భిక్షపతి, మోటె బాలు, వర్కాల బాలచందర్, చేగూరి ప్రభాకర్, కందాల కృష్ణ, జడల శివ, గుర్రా ల గణేశ్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన బిచ్చాల సుగుణమ్మకు మంజూరైన ఎల్‌ఓసీని శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, బొబ్బిలి నర్సిరెడ్డి, అన్నగంటి బాల్‌రాజ్, శివానంద్ పాల్గొన్నారు.

చెక్ డ్యామ్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి చిన్నేరు గురకాల మడుగుపై చెక్‌డ్యామ్ నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి శనివారం ఆ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రావి సురేష్ రెడ్డి, గాదె కరుణాకర్, రాజశేఖర్ రెడ్డి, చుక్క అశోక్, వనగంటి బాలు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనుల పరిశీలన



కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న కల్వర్టు పనులను శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. త్వరితగతి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులను తొలగించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మండల పరిధిలోని పాడిచేడు గ్రామానికి చెందిన సత్తయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మధు, యాదగిరి, దశరథ తదితరులు పాల్గొన్నారు.


భూ నిర్వాసితులకు పరిహారంగా భూమి ఇవ్వాలి



మాట్లాడుతున్న కల్లెం రాఘవరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గౌరెల్లి–భద్రాచలం జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారంగా అంతే ప్రభుత్వ భూమిని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో మండలంలోని పిలాయిపల్లి నుంచి ధర్మారెడ్డిపల్లి వరకు 229 ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారని అన్నారు. సాగుభూములు కోల్పోతుండడం వల్ల వ్యవసాయం ఆధారపడిన చాలా మంది రైతులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక జీఓ తెచ్చి భూ నిర్వాసితులకు ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇటమోని మహేశ్, పక్కీరు దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులను పంపిణీ చేస్తున్న దాతలు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం కుర్న భాగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో కిరణ్, దయాకర్, శ్రీనివాస్, హారిక, గీత, జ్యోతి, ప్యా రారం రాములు, అశోక్, సత్యనారయణ, యాదగిరి, రామ్‌రెడ్డి, ఐలేష్ కుమార్ మల్లేష్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భువనగిరిటౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మన వార్డుకు – మన చైర్మన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డ్రెయినేజీ వ్యవస్థలను మెరుగు పర్చాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బూడిద భిక్షమయ్యగౌడ్



మాజీ సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

ఆలేరురూరల్ : మాజీ సీఎం కేసీఆర్‌ను శనివారం ఆలేరు ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ తన జన్మదినం సందర్భంగా కలివారు. ఈ సందర్భంగా బూడిద భిక్షమయ్య గౌడ్‌ను మాజీ సీఎం కేసీఆర్ సన్మానించారు. ఆయన వెంట మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నిందితుడిని అరెస్టు చేయాలని డీసీపీకి వినతి

భువనగిరి క్రైమ్ / అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన మందుల వంశీ ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేయాలని కోరుతూ మృతుడి కు టుంబ సభ్యులు శనివారం డీసీపీ రాజేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కేసు నమోదు చేసి 25రోజులు గడుస్తున్న ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితుడిని అరెస్టు చేయడం లేదని వెంటనే నిందుతుడి అరెస్టు చేసి తమకు న్యాయం చే యాలని కోరారు. కార్యక్రమంలో మృతుడి తల్లిదండ్రులు మందుల యాదగిరి, పార్వతమ్మ , ఆదీప్ సైదులు, భిక్షం, మందుల బయ్యన్న, గిరిబాబు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం



భువనగిరిరూరల్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



యాదగిరిగుట్ట రూరల్: గౌరాయపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది



రామన్నపేట: ఉత్తటూరులో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

భువనగిరి రూరల్ : అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించా రు. అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దంతూరి బాగ్యమ్మ, ఆయమ్మ సంతోష, జ్యోతి, ప్రణవి, సాయమ్మ, బాయమ్మ, మహేష్, సంతోష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గౌరాయపల్లిలో..

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో అమ్మ మాట –అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో ర్యాలీని నిర్వహించి అంగన్‌వాడీ సేవల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు సీహెచ్ సునీత, సావిత్రి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంగం గ్రామంలోని శనివారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, మున్నీ, తల్లులు అశ్విని, పారిజాత పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు.

రామన్నపేట : అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉత్తటూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే ప్రీ ప్రైమరీవిద్య, పోషకాహార ప్రాధాన్యతను తల్లితండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్‌జీ, శ్రీనివాస్‌రెడ్డి, ఎఎపీసీచైర్మెన్ ప్రేమలత ఉపాధ్యాయులు మురళీ, గణేష్, గోపాల్‌రెడ్డి, సతీష్, రామచంద్రారెడ్డి, మంజుల, ఉమాదేవి, సుధ, యశోద, మల్లిక, ఏఎన్ఎం పద్మ అనిత, వేముల సైదులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్

మోత్కూరు : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని యూసీసీఆర్ఐ (ఎం.ఎల్) రాష్ట్ర నాయకుడు సురేందర్ అన్నారు. భారత విప్లవోద్యమ నాయకులు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డిల సంస్మరణ సభను మో త్కూరు పట్టణంలో వెంకటేశ్వర కాలనీలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పనికి తగ్గ ప్రతిఫలం లేక కూలీలు, కార్మికులు రోడ్డున పడుతున్నారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కొంగరి మల్లయ్య, వాయిల శ్రీనివాస్‌రెడ్డి, గంజి సత్తయ్య, వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి పెట్టాలి



మూన్ డే వేడుకల్లో పాల్గొన్న ట్రినిటీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనల వైపు కూ డా దృష్టి పెట్టాలని ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఇంటర్నేషనల్ మూన్ డే వేడుకలను శనివారం ట్రినిటీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతరిక్ష ప్రయాణ దుస్తులను వేసుకుని చిన్నారులు అలరించారు. అదే విధంగా బ్లూ డే వేడుకలను సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందమామే కాకుండా ఇతర అన్ని గ్రహాలపై ప్రయాణం చేసేందుకు ప్రయోగాలు జరగాల్సి ఉందన్నారు. ఆయా ప్రయోగాలలో తాము సైతం పాల్గొనే విధంగా విద్యార్థిలోకం ఇప్పటి నుంచి కలలు కనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమన్వయకర్తలు లోవ కుమారి, భార్గవి, సుమలత, కరుణ, మౌనిక, వనజ తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌కు స్థలం అప్పగించొద్దు

సంస్థాన్ నారాయణపురం: రైతులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని పోలీసు బెటాలియన్‌కు అప్పగించాలని ఆలోచన సరియైనది కాదని వెంటనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురంలోని పోలీస్ బెటాలియన్‌కు ఏర్పాటుకు ప్రతిపాదన చేసిన సర్వే నంబర్ 255లో గల ప్రభుత్వ భూములను శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన పరిశీలించారు. భూములను సాగు చేసుకుంటున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతలతండ్రుల కాలంనుంచి సాగు చేసుకుంటున్న రైతుల భూములను తీసుకోవాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. వారి వెంట ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్ద శ్రీనివాస్, నాయకులు బచ్చనగొని గాలయ్య, మండల కార్యదర్శిలు దుబ్బాక భాస్కర్ ,పల్లె శేఖర్ రెడ్డి, దేశిడి నరేందర్ రెడ్డి ,చిలువేరు అంజయ్య, బొడ్డుపల్లి గాలయ్య, చిలువేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'కాలకంఠ శతకం' ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : పట్టణానికి చెందిన కవి వడ్డెపల్లి రాజేశ్వర్ రచించిన కాలకంఠ శతకం పుస్తకఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం జాతీయ తెలుగు సాహి తీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు త్రివేణి సాహితీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుంటి దయానంద్, గజ్జెల రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జాతీయ తెలుగు పీఠం అధ్యక్షులు నలవోలు నర్సింహ రెడ్డి, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, నిజాం కళాశాల అసోసియేటెడ్ ప్రొఫెసర్ తడక యాదగిరి, పోరెడ్డి రంగయ్య, రావూరి వనజ, రాపోలు అరుణస్వామి, పాండాల మహేశ్వర్, రావిరాల స్వామి హాజరవనున్నట్లు వారు తెలిపారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ కల్యాకారి స్వప్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 28వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన వారంతా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వచ్చే నెల 4వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయా లి అని తెలిపారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



వన మహోత్సవ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంట్లో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ప్రిన్సిపల్ సరోజమ్మ, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, ఎస్ఎంసీ చైర్మన్ చింతల సాయిలు, వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు,ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, తాడూరి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ



ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

బీబీనగర్: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 25మంది వికలాంగులకు మోటివేషన్ ఇండియా, సుధాకర్‌గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ట్రై సైకిళ్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధి సునితదీదీ, మోటీవేషన్ ఇండియా ప్రతినిధులు సుధాకర్, ప్రశాంత్, విష్ణు, నందిని, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరి రూరల్ : ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్లు పెంట నరసింహ, ఎన్నబోయిన ఆంజనేయులు కోరారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శని వారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో పల్లెపాటి బాలయ్య, ఇట్టబోయిన గోపాల్, ఎన్నబోయిన జహంగీర్, ఉడుత బాస్కర్, సత్యనారాయణ, డొప్ప వెంకటేష్, పిట్టల బాలరాజ్ పాల్గొన్నారు.